www.aksharamtelugudaily.com

# అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

అనుబంధ సంచిక

శనివారం, 17 ఆగస్టు 2024 పేజీలు : 4

## ఘనంగా వరలక్ష్మీ వ్రతం..



ఖమ్మం /తల్లాడ (అక్షరంన్యూస్): జూలూరు పాడు మండలం కాకర్ల గ్రామంలో పాలగుట్టపై వేంచేసి ఉన్న శ్రీ రుక్మిణి సహిత సంతాన వేణుగోపాల స్వామి వారి దేవస్థానంలో రెండవ శ్రావణ శుక్రవారం సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో పెద్ద సంఖ్యలో సామూహిక వరలక్ష్మి వ్రతం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమానికి కాకర్లతో పాటు చుట్టుపక్కల ఉన్న అనేక గ్రామాల నుండి పెద్ద సంఖ్యలో మిగతా4 లో..

# హైడ్రా అంటే ఇక హడలే...!









- హైడ్రా కమిషనర్ ఏవి. రంగనాథ్
- జిహెచ్ఎంసి లో పర్మిషన్ జి ప్లస్ 2కు, నిర్మాణం మాత్రం ఆరేడు అంతస్తులు.
- ఎఫ్టిఎల్, బఫర్ జోన్లలో ఆక్రమ కట్టడాలను ఉపేక్షించేది లేదు.



హైడ్రా జీహెచ్ఎంసీ పరిధిలో చెరువుల ఆక్రమణలపై హైడ్రా కొరడా ఝుళిపించనుంది. చెరువుల ఆక్రమణలను గుర్తించి, అక్రమ కట్టడాలను నిర్మోహమాటంగా కూల్చివేయనుంది. చెరువులు పునరుద్ధరణే లక్ష్యమని కమిషనర్ రంగనాథ్ తెలిపారు.

### చెరువుల సుందరీకరణ పేరుతో ఎఫ్టిఎల్, బఫర్ జోన్లు హమ్ పట్?

శేరిలింగంపల్లి నియోజకవర్గం లో గత ప్రభుత్వంలో చెరువుల సుందరీకరణ పేరుతో ఎన్నో చెరువులు కుంటలు కబ్జాదారుల అనుసంధానంలో నిర్మాణాలు చేపట్టారు. ఇప్పుడు వాటిని హైడ్రా కమిషన్ సీరియస్ గా తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని స్థానిక ప్రజలు, నాయకులు కోరుతున్నారు. కొంతమంది బిల్డర్లు జిహెచ్ఎంసి లో జి ప్లస్ 2, జి ప్లస్ 3 కి పర్మిషన్ తీసుకొని ఎలాంటి సేఫ్టీ ప్రికాషన్స్ లేకుండా ఆరు, ఏడు అంతస్తులు నిర్మిస్తున్నారు వీటిపై కూడా దృష్టి పెట్టాలని స్థానికులు కోరుతున్నారు. వర్షాకాలంలో సెల్లార్లకు అనుమతి లేని నేపథ్యంలో అనుమతులను బేఖాతరు చేస్తూ కొంత మంది బిల్డర్లు అదే పనిగా సెల్లార్ గుంతలు తీస్తున్నారు, వీటిపై కూడా జిహెచ్ఎంసి కమిషనర్ అమ్రాపాలి కఠినమైన చర్యలు తీసుకోవాలని శేరిలింగంపల్లి నియోజకవర్గం స్థానికులు కోరుతున్నారు. జీహెచ్ఎంసీ పరిధిలోని లేక్, బఫర్ జోన్‌లో నిర్మించిన అక్రమ నిర్మాణాలపై హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్స్ మానిటరింగ్ అండ్ ప్రొటెక్షన్ (హైడ్రా) చర్యలు చేపట్టింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆస్తులను కాపాడే లక్ష్యంతో సీఎం రేవంత్ రెడ్డి హైడ్రాను ఏర్పాటు చేశారు. నగరంలోని బఫర్‌జోన్‌లో అక్రమ నిర్మాణాలపై కొరడా ఝుళిపించనుంది. నగరంలో ఆక్రమణలపై ప్రజల నుంచి పెద్దఎత్తున ఫిర్యాదులు వస్తున్నాయి. దశలవారీగా హైడ్రా పని చేస్తుంది. మొదటి దశలో ఆక్రమణలను అరికట్టడం.. రెండో దశలో అక్రమ నిర్మాణాలు, అనుమతుల నిరాకరణపై చర్యలు తీసుకుంటారు. మూడో దశలో చెరువుల్లో పూడిక తీసి వర్షపు నీటిని మళ్లించనున్నారు. గ్రేటర్ పరిధిలో వరుస దాడులతో అక్రమ నిర్మాణాలు, కబ్జాలను పెద్దమొత్తంలో తొలగించనున్నారు.

2లో..

■ శేరిలింగంపల్లి అక్షరం క్రైమ్ న్యూస్ ప్రతినిధి

## సీఎంఆర్ లక్ష్యం సెప్టెంబర్ 30

### రైస్ మిల్లర్లతో సమీక్షా సమావేశంలో అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్.

రాజన్న సిరిసిల్ల /వేములవాడ, (అక్షరం న్యూస్):సీఎంఆర్ లక్ష్యం సెప్టెంబర్ 30వ తేదీలోగా పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ ఆదేశించారు. 2023-24 ఖరీఫ్ సీజన్ సీఎంఆర్ రా రైస్ లక్ష్యంపై జిల్లాలోని రైస్ మిల్లర్లతో జిల్లా సమీకృతకార్యాలయాల ఆదాయంలో ఆడిటోరియంలో అదనపు కలెక్టర్ శుక్రవారం సమీక్ష సమావేశం నిర్వహించారు.



2లో..

## అక్రమంగా తరలిస్తున్న 620 గ్రాముల హెరాయిన్ పట్టివేత

### మాదాపూర్ డిసిపి వినీత్‌ఐపీఎస్

శేరిలింగంపల్లి అక్షరం క్రైమ్ ప్రతినిధి: సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో గచ్చిబౌలిలో 620 గ్రాముల హెరాయిన్ పట్టివేత - నిందితుల అరెస్టు సైబరాబాద్?లో అక్రమంగా అక్రమంగా తరలిస్తున్న డ్రగ్స్?ను పోలీసులు పట్టుకున్నారు. మాదక ద్రవ్యాల సరఫరాదారుల నుంచి రూ. 4.65,40,000/- కోట్లు విలువైన హెరాయిన్‌ను మిగతా2 లో..



# సైబర్ నేరాల పట్ల ప్రజలకు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలి




**- గంజాయి అక్రమ రవాణాను అరికట్టడంలో జిల్లా పోలీసుల పనితీరు భేష్**
**- జిల్లా పోలీస్ అధికారులతో సమీక్షా సమావేశంలో పాల్గొన్న మల్టిజోన్-1 ఐజీపి: చంద్రశేఖర్ రెడ్డి**

**భద్రాద్రి జిల్లా /కొత్తగూడెం/ ఆగస్టు.16/ అక్షరం న్యూస్:** సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలకు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని మల్టిజోన్-1 ఐజీపి చంద్రశేఖర్ రెడ్డి సూచించారు. శుక్రవారం హేమచంద్రపురం నందు గల జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్లో జిల్లా పోలీసు అధికారులతో మల్టీ జోన్-1 ఐజిపి చంద్రశేఖర్ రెడ్డి ఐపీఎస్ సమీక్షా సమావేశాన్ని ఏర్పాటు చేసారు. సమావేశానికి విచ్చేసిన ఐజీపీ ను జిల్లా ఎస్పీ రోహిత్ రాజు స్వాగతం పలికారు. అనంతరం జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా పోలీసుల పనితీరును మరియు నిషేధిత మావోయిస్టుల కదలికల పట్ల ప్రస్తుత స్థితిగతులను ఎస్పీ వివరించారు. ఈ సందర్భంగా ఐజీ మాట్లాడుతూ జిల్లాలోని మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో పనిచేసే పోలీసు అధికారులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటూ, వారి కదలికలపై ప్రత్యేక నిఘాను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. తెలంగాణ-చత్తీస్గడ్ రాష్ట్రాల సరిహద్దు ప్రాంతాల్లో నిషేధిత మావోయిస్టులు ఎలాంటి అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడకుండా వారిని నివారించాలని తెలిపారు. శాంతి భద్రతల పరిరక్షణ విషయంలో చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. గంజాయి వంటి మత్తు పదార్థాల అక్రమ రవాణాను అరికట్టడంలో జిల్లా పోలీసుల పనితీరు ప్రశంసనీయమని, అంతే ఉత్సాహంతో పనిచేయాలని అన్నారు. జిల్లాలోని ప్రతి పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, 5%ా% అమల్లో భాగంగా పోలీస్ స్టేషన్లోని రికార్డులను, ఫైళ్లను ఒక క్రమపద్ధతిలో అమర్చుకోవాలని సూచించారు. పోలీస్ స్టేషన్లో పరిధిలోని ప్రతీ ప్రాంతంలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకొనే విధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు. సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలకు నిత్యం అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేస్తూ అప్రమత్తం చేయాలని తెలియజేసారు. అనంతరం హెడ్క్వార్టర్స్ ప్రాంగణంలో ఐజీ జిల్లా ఎస్పీ రోహిత్ రాజు తో కలిసి మొక్కలు నాటారు. ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ పరితోష్ పంకజ్ , భద్రాచలం ఏఎస్పీ అంకిత్ కుమార్ సంక్వర్ , ఇల్లందు డిఎస్పి చంద్రభాను, పాల్వంచ డిఎస్పి సతీష్ కుమార్, మణుగూరు డిఎస్పి రవీందర్ రెడ్డి, డిసిఆర్బి డిఎస్పి మల్లయ్య స్వామి, ఏవో జయరాజు మరియు సీఐలు, ఆర్ఐలు, ఎస్సైలు తదితరులు పాల్గొన్నారు.






## అక్రమంగా తరలిస్తున్న 620 గ్రాముల హెరాయిన్ పట్టివేత




(మొదటి పేజీ తరువాయి)

స్వాధీనం చేసుకుని నిందితులను అరెస్టు చేశారు. రాష్ట్రంలో మాదకద్రవ్యాల కట్టడికి పోలీసులు ఎన్ని చర్యలు తీసుకుంటున్నప్పటికీ డ్రగ్స్ సరఫరాదారుల ముఠా ఆగడాలకు మాత్రం అడ్డుకట్ట పడటం లేదు. రోజుకో కొత్త మార్గం ద్వారా రాష్ట్రానికి డ్రగ్స్?ను చేరవేస్తున్నారు. తాజాగా సైబరాబాద్?లో ఇలాంటి ఘటనే జరిగింది. గచ్చిబౌలి టెలికాంనగర్లో అక్రమంగా తరలిస్తున్న 620 గ్రాముల హెరాయిన్ మత్తుపదార్థాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. దాని విలువ రూ. 4.65,40,000/- కోట్లు ఉంటుందని పోలీసులు అంచనా వేస్తున్నారు. నెలల వ్యవధిలో ఇలాంటి ఘటనలు పునరావృతం అవ్వడంతో చర్చనీయాంశంగా మారింది. మరోవైపు రాష్ట్రాన్ని డ్రగ్స్ రహిత తెలంగాణగా తీర్చిదిద్దేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి ఇప్పటికే స్పష్టమైన అదేశాలు జారీ చేశారు. సైబరాబాద్ ఎస్ఓటి, మాదాపూర్, రాయదుర్గం పోలీసులు అరెస్టు చేశారు. (03), హెరాయిన్ పేస్ట్ సరఫరాదారులు, (05) వినియోగదారులు 620 గ్రాముల హెరాయిన్ పేస్ట్ మందు, (02) నాలుగు ధాన్యాలు (02) నాలుగు. విలువ రూ. 4,65,40,000/- మాదాపూర్ డిసిపి వినీత్ఐపీఎస్ మీడియా సమావేశంలో వెల్లడించారు. సమావేశంలో డిసిపి ఎస్ఓటి, సైబరాబాద్, శ్రీనివాస రెడ్డి, ఏడిసిపి, ఎస్ఓటి %�డ% జయరామ్, ఏడిసిపి మాదాపూర్, శ్రీకాంత్, ఏసీపీ మాదాపూర్ పాల్గొన్నారు.

## సీఎంఆర్ లక్ష్యం సెప్టెంబర్ 30

(మొదటి పేజీ తరువాయి)



ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. 2023-24 ఖరీఫ్ సీజన్ 1,34,861 క్వింటాళ్ల రా రైస్ ఇవ్వాల్సి ఉండగా, ఇప్పటిదాకా 63,742 క్వింటాళ్లు ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా(ఎఫ్ సీ ఐ) సివిల్ సప్లై శాఖలకు అప్పగించడం జరిగిందని వెల్లడించారు. జిల్లాలోని రైస్ మిల్లర్లందరూ వారికి కేటాయించిన ధాన్యాన్ని వచ్చేనెల 30వ తేదీలోగా ఎఫ్ సీ ఐ, సివిల్ సప్లై కి సీఎంఆర్ రైసు రా రైస్ అందజేయాలని ఆదేశించారు. ఎట్టి పరిస్థితుల్లో గడువు పెంచరని స్పష్టం చేశారు. అనంతరం జిల్లాలోని మిల్లుల వారిగా ఇచ్చిన లక్ష్యం వారు పూర్తి చేసిన ఉత్పత్తి వివరాలు వెల్లడించారు. ఇప్పటివరకు రా రైస్ ఇవ్వడంలో వెనుకబడిన మిల్లులను గుర్తించి వెంటనే అందించేలా చర్యలు తీసుకోవాలని, ఆయా మిల్లులను నిత్యం తనిఖీ చేయాలని అధికారులు ఆదేశించారు. సీఎంఆర్ ఇవ్వడంలో నిర్లక్ష్యం వహించే రైస్ మిల్లులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైస్ మిల్లర్లు ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. జిల్లాలోని రా రైస్ మిల్ యజమానులందరూ సమన్వయంతో ప్రభుత్వం అందించిన లక్ష్యాన్ని పూర్తి చేయాలని వివరించారు. గన్ని బ్యాగులు సమస్యను పరిష్కరించాలని రైస్ మిల్లుల యజమానులు అదనపు కలెక్టర్ ను కోరారు. సమావేశంలో జిల్లా పౌర సరఫరాల అధికారి జితేందర్ రెడ్డి, జిల్లా పౌర సరఫరాల మేనేజర్ జితేంద్ర ప్రసాద్, డీటీలు తదితరులు పాల్గొన్నారు.

# హైడ్రా అంటే ఇక హడలే...!

(మొదటి పేజీ తరువాయి)

**బఫర్ జోన్ లో అక్రమ కట్టడాలను ఉపేక్షించేది లేదు.**

గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో చాలా చెరువులు మాయం, 400లకు పైగా చెరువులు, కుంటలు ఉన్నాయని ఏవి. రంగనాథ్ తెలిపారు. ఎన్ఆర్ఎస్సి నివేదిక ప్రకారం గత 44 ఏళ్లలో నగరంలో అనేక చెరువులు కనుమరుగయ్యాయి. అనేక చెరువులు ఆక్రమణలకు గురై నిర్మాణాలు చేపట్టారు. అలాంటి అక్రమ నిర్మాణాలను గుర్తించి తొలగిస్తారు. బఫర్ జోన్లో అక్రమ కట్టడాలను తొలగించకుంటే హైదరాబాద్ భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారుతుందన్నారు. త్వరలో ప్రభుత్వం హైడ్రామాకు పెద్దఎత్తున సిబ్బందిని



నియమించనుందని తెలిపారు. హైడ్రాలో పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేస్తామన్నారు. హైడ్రా పరిధి 2,500 చదరపు కిలోమీటర్లు అని ఆయన చెప్పారు. అవకాశవాదంతో గొలుసుకట్టు చెరువులన్నీ ఆక్రమణలకు గురయ్యాయన్నారు. చెరువులకు నీటిని మళ్లించే కాల్వలు కూడా పూడుకుపోయాయి. చెరువు ఎఫ్టీఎల్, బఫర్ జోన్లో ప్లాట్లు కొనుగోలు చేయవద్దని ప్రజలను కోరారు. రాజకీయ ఆరోపణలపై స్పందించబోనని ఏవీ. రంగనాథ్ అన్నారు. బఫర్ జోన్, ఎఫ్టిఎల్ పరిధిలో నిర్మాణం చేపట్టాలంటే భయపడాల్సిన పరిస్థితి తీసుకొస్తామని ఆయన అన్నారు.

## 'నాయిని 'కుటుంబాన్ని పరామర్శించిన అల్లం నారాయణ



**జ్యోతి నగర్ ఆగస్టు 16 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:** ఇటీవల మృతి చెందిన గోదావరిఖని సీనియర్ జర్నలిస్ట్ ,టీ .యు .డబ్లూ. జె (హెచ్. 143) రాష్ట్ర నాయకులు నాయిని మదునయ్య కుటుంబాన్ని శుక్రవారం యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ,తెలంగాణ ప్రెస్ అకాడమీ మాజీ అధ్యక్షులు అల్లం నారాయణ ,ప్రధాన కార్యదర్శి అస్కాని మారుతీసాగర్ మాజీ ఎమ్మెల్యే జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ పుట్ట మధు పరామర్శించారు. ఈ మేరకు మదునయ్య సతీమణి విజయకుమారి,సోదరుడు నాయిని ఓదెలు ,కుమారులు నాయిని హరీష్,హరిదీప్ లను పరామర్శించారు. ఆయన మృతి జర్నలిస్ట్ లకు,యూనియన్ కు తీరని లోటు అని అన్నారు. 4 దశాబ్దాలకు పైగ జర్నలిజం లో ఆయన చేసిన మరువారనివని అన్నారు. వారి కుటుంబానికి మనో ధైర్యాన్ని కల్పించారు. అనంతరం ఆయన చిత్ర పటానికి నివాళులు అర్పించారు. ఈ కార్య క్రమం లో పెద్దపల్లి మాజీ జెడ్ పి చైర్ పర్సన్ పుట్టమధు ,యూనియన్ రాష్ట్ర ఉపాద్యక్షులు రామ్ గోపాల్,లాయక్ పాషా,హైదరాబాద్ యూనిట్ కార్య దర్శి నవీన్,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తగరపు శంకర్,జిల్లా అధ్యక్షులు ఎడ్ల రవీందర్ రెడ్డి,ఉపాద్యక్షులు ముచ్చకుర్తి కుమార్. తదితరులు ఉన్నారు.

## బంగ్లాదేశ్ లో హిందువుల హత్యలకు నిరసనగా హిందూ ఐక్యవేదిక తలపెట్టిన బంద్‌ని పాటించండి

**- ప్రజలకు కందుల సంధ్యారాణి అభ్యర్థన**



**జ్యోతి నగర్ ఆగస్టు 16 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ :** ప్రపంచ దేశాలలో ఉన్న హిందువులు నిరసనలు చేస్తున్న సందర్భంగా రామగుండం నియోజకవర్గం లో 17వ తారీఖున హిందూ ఐక్యవేదిక బంద్ కి పిలుపునిచ్చాయి. దీనికి బీజేపీ పూర్తి మద్దతు తెలుపుతున్నది. ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా అన్ని ప్రాంతాలలో బంద్ ని పాటించి ప్రమాద తీవ్రతను తెలియజేసేలా నిరసన వ్యక్తం చేయాలి అని వ్యాపారస్తులకు, పాఠశాలలకు, ప్రజలకు కందుల సంధ్యారాణి విజ్ఞప్తి చేశారు. ప్రపంచ దేశాలలో సంఘటన ఏదైనా హిందూ మైనారిటీ ల హత్యలు సాధారణం అయిపోయాయి. ఒకప్పుడు భారత్ లో గుళ్ళు పగలగొట్టి, తగలబెట్టి హిందువులను ఊచకోత కోసినట్టే ఇప్పుడు బంగ్లాదేశ్ లో హిందువులపై మారణకాండ జరుగుతుంది. అసలు అక్కడ గొడవలకు కారణాలకు హిందువులకు సంబంధం లేకపోయినా అవకాశం వచ్చినప్పుడల్లా హిందువుల మీద దాడులు దిగ్భ్రాంతిని కలిగిస్తున్నాయి. బందుకు ప్రజలు మద్దతు ఇవ్వాలని ఆమె కోరారు.

## ఐటీ శాఖ మంత్రిని సన్మానించిన తాజా మాజీ ఎంపీపీ



**రామగిరి (పెద్దపల్లి జిల్లా) ఆగస్టు 16 అక్షరం న్యూస్:** కరీంనగర్ లో జరిగిన 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు , రాష్ట్ర%ఐ% ఐటి పరిశ్రమల శాఖా మంత్రివర్యులు, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ బాబు రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధి గా పాల్గొని జెండా ఆవిష్కరణ చేశారు. తర్వాత వారిని కరీంనగర్ ఆర్ అండ్ బి గెస్ట్ హౌజ్ లో కలిసి స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన తాజా మాజీ ఎంపీపీ కొండా శంకర్ ఇటీవల అమెరికా, దక్షిణ కొరియా విదేశీ పర్యటన ద్వారా దాదాపు 31,500 కోట్లకు పైగా పెట్టుబడులు సాధించి నిన్న స్వదేశానికి వచ్చిన సందర్భంగా మర్యాదపూర్వంక కలిసి ఘనంగా సన్మానించి పుష్పగుచ్చం అందివ్వడం జరిగిందని తెలిపారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఆకుల కిరణ్, జాగిరి సదానందం, ప్రసాద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# 50 మంది మహిళలకు ఎన్టీపీసీ ఉచిత కుట్టు శిక్షణా బ్యూటీషియన్ కోర్సు ప్రారంభం





**జ్యోతి నగర్ ఆగస్టు 16 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్ :** మహిళా సాధికారత కార్యక్రమాల్లో భాగంగా ఎన్టిపిసి రామగుండం తెలంగాణ ప్లాంటు ఆధ్వర్యంలో సిఎస్ఆర్ పథకం కింద శనివారం మూడు నెలల ఉచిత గుంటూరు శిక్షణ బ్యూటిషన్ కోర్సులను ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని లైఫ్ స్కిల్ అకాడమీలో దీప్తి మహిళా సమితి అధ్యక్షురాలు చిన్మయిదాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి స్త్రీ ఆర్థికంగా స్వతంత్రంగా ఉండాలి మరియు తన కుటుంబానికి సహకరించాలి మరియు సహాయం చేయాలి- అని శ్రీమతి చిన్మయి దాస్ అన్నారు. జంలో శిక్షణ తీసుకున్న బాలికలతో ఆమె మాట్లాడారు. నిరంతరం లైబ్రరీలకు వెళ్లి అధ్యయనం చేయాలని సూచించారు.

10వ తరగతిలో మంచి మార్కులు సాధించిన విద్యార్థులకు ఉత్కర్ష్ స్కాలర్‌షిప్ అందించారు.

10 మంది జం బాలికలకు స్కూలుకు వెళ్లడానికి 10 సైకిల్లు బహూకరించారు. ఈ కార్యక్రమంలో ఏజీఎం హెచ్ఆర్

బిజోయ్ కుమార్ సిక్దర్, శ్ జ్యోత్స్నా త్రిపాఠి, వైస్ ప్రెసిడెంట్, దీప్తి మహిళా సమితి, రూపా సింఘా రాయ్, సంక్షేమ ఇంఛార్జి, ఇతర సీనియర్ సభ్యులు మరియు హెచ్ఆర్ విభాగానికి చెందిన అధికారులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో నెలకొల్పిన బి థర్మల్ స్టేషన్ తరలిపోకుండా కాపాడండి





**- జెన్కో అధికారులతో కందుల సంధ్యారాణి**

**జ్యోతి నగర్ ఆగస్టు 16 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ :** రామగుండం బి థర్మల్ పవర్ స్టేషన్ ను తరలించవద్దని, ఇక్కడ ఉద్యోగులను ఇతర ప్రదేశాలకు బదిలీ చేయకూడదని

జెన్కో అధికారులు సివిల్ డైరెక్టర్ అజిత్, ప్రాజెక్టు డైరెక్టర్ సచ్చిదానందం లను కలిసి రామగుండం జెన్కో సంస్థ ఎట్టి పరిస్థితుల్లో మూసివేసి ఇక్కడి నుండి తరలించవద్దు అని విజ్ఞప్తి పత్రాన్ని కందుల సంధ్యారాణి అందజేశారు. ఈ సందర్భంగా కందుల సంధ్యారాణి మాట్లాడుతూ జెన్కో పరిశ్రమను రామగుండంలో మూసివేయడం వల్ల 300 ఉద్యోగుల కుటుంబాలే కాకుండా స్థానిక వ్యాపారాలు, పాఠశాలలు, రవాణా లాంటివి తీవ్ర ప్రభావాన్ని చూపుతాయి.

జెన్కో అంటేనే రామగుండం పారిశ్రామిక ప్రాంతం ఏర్పడడానికి ఒక మూల స్తంభం. ప్రజలకు ఇది ఒక ఎమోషన్. జెన్కో లేకుండా రామగుండాన్ని ఊహించలేము. నిపుణులు చెప్పినట్టు ఒక 10 కోట్లు మరమ్మత్తులకు, యంత్రాలకు కేటాయిస్తే ఇంకో 5 ఏళ్లు ఫ్యాక్టరీ నడిచే అవకాశం ఉంది. రాష్ట్ర ప్రభుత్వం ఇక్కడ విద్యుత్ సంస్థ పెడతామని హామీ ఇచ్చిన

సందర్భంగా ఆలోపు జెన్కో ని నడిపిస్తే కంపనీ కి, ఉద్యోగులకు, స్థానిక వ్యాపారులకు, ప్రజలకు మంచి జరుగుతుంది. కాబట్టి ఈ ప్రక్రియపై దృష్టి పెట్టి రామగుండం ఉద్యోగులు, ప్రజలకు త్వరిత న్యాయం చేయవలసిందిగా అధికారులకు విజ్ఞప్తి చేశాను అని తెలియజేశారు. తదనంతరం జెన్కో ఉద్యోగులు, ఉద్యోగ సంఘాల నాయకులు కందుల సంధ్యారాణి కి పుష్పగుచ్ఛం ఇచ్చి ధన్యవాదాలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో రామగుండం మండల అధ్యక్షుడు మిట్టపల్లి సతీష్, బిజెపి నాయకులు బరుపాటి నారాయణ, కూర వెంకటేష్, తిప్పని కుమార్, బీజేపీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## కొత్తగూడెం వెళ్లిన భర్త తిరిగి రాలేదని భార్య ఫిర్యాదు



**జ్యోతి నగర్ ఆగస్టు 16 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:** ఎన్ టి పి సి అన్నపూర్ణ కాలనీకి చెందిన సింగరేణి 11 ఇంక్లైన్ బొగ్గు గని లో పనిచేసే ధర్ముల రామ్మోహన్, ఈనెల 12న డ్యూటీ కి వెళ్లి ఇంటికి రాలేదని అతని భార్య రాజా కుమారి ఎన్టిపిసి పోలీసులకు ఫిర్యాదు చేశారు. డ్యూటీకి వెళ్లి, ఆతర్వాత కొత్తగూడెంకి వెళ్లుతానని ఫోన్ ద్వారా తెలిపి వెళ్ళిపోయినాడు ఇప్పటి వరకు ఇంటికి తిరిగి రాలేదని ఆమె ఫిర్యాదు చేశారు. భార్య రాజకుమారి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఏ ఎస్ బుచ్చి నాయుడు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# మెగా హెల్త్ ఉచిత వైద్య శిబిరం





**- సీతక్క ఫౌండేషన్**

**మహబూబాబాద్ జిల్లా/ కొత్త గూడ/ ఆగస్టు(16)** ములుగు అసెంబ్లీ మహబూబాద్ జిల్లా స్థానిక కొత్తగూడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ, గ్రామీణ అభివృద్ధి శాఖ స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రివర్యులు డాక్టర్ అనసూయ సీతక్క వారి ఆదేశాల మేరకు సీతక్క ఫౌండేషన్ చైర్మన్ కుంజ కుసుమాంజలి సూర్య వారు చేపట్టిన మెగా "హెల్త్ "వైద్య శిబిరం కార్యక్రమంకు శ్రీకారం చుట్టారు ఈ కార్యక్రమంలో డాక్టర్ వి రమేష్ ఎండి , డాక్టర్ నవీన్ రెడ్డి ఎండి పీడియాట్రిక్, డాక్టర్ వి శ్రవణ్ బి ఎ ఎం ఎస్ ... క్వాలిఫైడ్అనుభవం గల వైద్యులచే 1500 మంది పేషెంట్స్ ఓపి విభాగం వైద్య పరీక్షలు నిర్వహించి ఉచిత మందులు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో వజ్జ సారయ్య కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, చల్ల నారాయణరెడ్డి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, సుంకరబోయిన మొగిలి కొత్తగూడ బ్లాక్ అధ్యక్షులు, బానోత్ రూప్సింగ్ జిల్లా ప్రధాన కార్యదర్శి, లావణ్య వెంకన్న కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మాజీ సర్పంచ్ లు ఇర్ప రాజేశ్వర్ గోవిందపూర్ మల్లెల రణధీర్ కొత్తగూడ మాజీ ఎంపిటిసి హలవత్ సాలుకీ సురేష్ కొత్తగూడ టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుమ్మడి సమ్మయ్య, ఎండి సయ్యద్ మండల కో ఆప్షన్ , వేలుదండి వేణు కొత్తగూడ టౌన్ ఉపాధ్యక్షులు , మహమ్మద్ యాకూబ్ పాషా టౌన్ ప్రధాన కార్యదర్శి,వి జితేందర్ వజ్జ రాకేష్, అల్లాడి రాజు, కృష్ణ, ఇరుప వెంకన్న, కే దాస్ ప్రసాద్ కార్లయి ఉపసర్పంచ్ కార్యకర్తలు (పజలు తదితరులు పాల్గొన్నారు.

# కేటీఆర్ మహిళా లోకానికి క్షమాపణ చెప్పాలి...

**- ధనియాకుల రామారావు కాంగ్రెస్ గార్ల మండల అధ్యక్షులు...**



**మహబూబాబాద్ /గార్ల /ఆగస్టు16/అక్షరం న్యూస్:** మహిళల పట్ల అభ్యంతరకర వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్యే కేటీఆర్ పై గార్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ధనియాకుల రామారావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ మహిళా లోకాన్ని కించపరిచే విధంగా మాట్లాడిన కేటీఆర్ దిష్టి బొమ్మను గార్ల మండల కేంద్రంలోని స్థానిక నెహ్రూ విగ్రహ కూడలి వద్ద దగ్ధం చేశారు. అనంతరం రామారావు మాట్లాడుతూ,ఆర్టీసీ బస్సుల్లో మహిళలు బ్రేక్ డాన్స్ లు, రికార్డింగ్ డాన్స్ లు చేసుకోవచ్చు అని కేటీఆర్ అత్యంత జుగుప్సకరంగా మాట్లాడారని మండిపడ్డారు. మీ తండ్రి కేసీఆర్ మీకు నేర్పిన గౌరవం, సంస్కారం ఇదేనా అని ప్రశ్నించారు. మహిళల పట్ల కేటీఆర్ చేసిన వ్యాఖ్యలు తీవ్ర అభ్యంతరకరమని, తెలంగాణ మహిళా లోకానికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఆడవాళ్ళను కించపరిచే విధంగా బ్రేక్ డాన్సులు చేసుకోండి అనడం మీ బుర్రలో వున్న బురదకు నిదర్శనమని చెప్పారు. గత పది సంవత్సరాలు హైదరాబాద్ లో క్లబ్బులు, పబ్బులు, బ్రేక్ డాన్సులు ప్రోత్సహించిన చేసిన చరిత్ర మీదంటూ ఆయన విమర్శించారు. మహిళలు ఆర్థికంగా ఎదగాలని,వారి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తుంటే జీర్ణించుకోలేని మీకు ప్రజలు బుద్ధి చెబుతారన్నారు. మహిళలకు రవాణా భారాన్ని తగ్గించేందుకు ఉచిత బస్సు ప్రయాణాన్ని అమలు చేస్తున్నామని తెలిపారు. శ్రమజీవులు, శ్రామిక మహిళలు ప్రయాణ సమయంలో సమయం వృధా చేయకుండా ఏదోక పని చేసుకుంటే తప్పేంటి అని అన్నారు. అలాంటి వారిని బ్రేక్ డాన్స్ లు వేసుకోమనడం దుర్మార్గమని వెల్లడించారు. ప్రజలకు ఉపయోగపడే పథకాలు మీకు నచ్చవని, ఎలాగో మీరు చేయలేదని,మేము చేస్తే దాని మీద తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు బాపనపల్లి సుందర్, గులగట్టు లెనిన్, కోళ్ల కుమార్ గౌడ్, అశోక్, రాంసింగ్, చిలకబాబు, వీరాస్వామి, గుగులోత్ హరి, ఇస్లావత్ రావుజీ, ఇమ్రాన్ పఠాన్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వరలక్ష్మీ వ్రతం..







(మొదటి పేజీ తరువాయి)

తెల్లవారుజాము నుండి గుడికి వచ్చి పూజా కార్యక్రమాలు నిర్వహించారు 11 గంటలకు సామూహిక వరలక్ష్మి వ్రతం కార్యక్రమాన్ని నిర్వహించిన అనంతరం శ్రీ హెూమం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ హెూమ కార్యక్రమం ప్రజలు విరివిగా పాల్గొన్నారు అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్న ప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ చెరుకుమల్లి కృష్ణయ్య కమిటీ సభ్యులు ఢిల్లీ వెంకటేశ్వర్లు అల్లరి నరసింహారావు మిర్యాల రమేష్ వివిధ గ్రామాల పెద్దలు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ పూజా కార్యక్రమాన్ని ఆలయ పూజారి ఫణి కుమార్ ఆచార్యులు నిర్వహించారు.

## మాజీ సర్పంచ్ ను పరామర్శించిన సీనియర్ జర్నలిస్టు



**రామగిరి (పెద్దపల్లి జిల్లా) ఆగస్ట్ 16 అక్షరం న్యూస్:**రామగిరి మండలం నాగపల్లికి చెందిన మాజీ సర్పంచ్ తీగల సమ్మయ్యను సీనియర్ జర్నలిస్ట్ జబ్బార్ ఖాన్ శుక్రవారం పరామర్శించారు. సమ్మయ్య తల్లి తీగల మల్లక్క ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా మల్లక్క చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం మల్లక్క కుటుంబానికి సానుభూతి వ్యక్తం చేశారు. ఆయన వెంట పలువురు నాయకులు కుటుంబ సభ్యులు ఉన్నారు.

## పెళ్లిరోజు పేద విద్యార్థినికి ఆర్థిక సహాయం



**జ్యోతి నగర్ ఆగస్టు 16 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్:** ఎన్టిపిసి పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు రావికంటి అంజయ్య- విజయలక్ష్మి దంపతుల 26వ పెళ్లిరోజు సందర్భంగా శుక్రవారం చదువుల తల్లి సిరికి ఆర్థిక సహాయం అందించి పుణ్యకార్యానికి పూనుకున్నారు...

రామగుండం కార్పొరేషన్ 3వ డివిజన్ జంగాల పల్లిలో నివాసముండే కూనారపు పోశం - వెంకటలక్ష్మి దంపతుల పెద్ద కూతురు సిరి చదువుల్లో రాణిస్తూ అండగా అనారోగ్య సమస్య తనను వెంటాడుతూ వస్తుంది. ప్రభుత్వ కళాశాలలో చదివిన సిరి ఇంటర్లో %జజుజ% లో 927 మార్కులు సాధించి కళాశాల టాపర్ గా నిలిచింది. అయితే సిరి ఆటో ఇమ్యూన్ వ్యాధిన బారినపడి రెండు కిడ్నీలు పనిచేయకపోవడంతో వైద్యుల సలహా మేరకు వారానికి రెండు సార్లు డయాలసిస్ చేయిస్తున్నారు. కాగా సిరి అనారోగ్యం తల్లిదండ్రులకు భారంగా మారడంతో చదువుల తల్లి సిరికి సహాయం అందిచేవారి కోసం ఎదురుచూస్తున్నారు. ఈ విషయం తెలుసుకున్న ఎన్టీపీసీ పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు రావికంటి అంజయ్య- విజయలక్ష్మి దంపతులు తమ 26వ పెళ్లిరోజున ఎలాంటి వేడుకలు చేసుకోకుండా చదువుల తల్లి సిరికి 5 వేల రూపాయల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చదువుల్లో రాణిస్తున్న సిరికి చిన్నతనంలోనే రెండు కిడ్నీలు పనిచేయకపోవడం భాదకరమని అన్నారు. ఆ భగవంతుని కృపతో దాతల సహకారంతో సిరి మళ్ళీ ఆరోగ్యం కుదుటపడాలని కోరుకున్నారు. ఈ ప్రాంత దాతలు సిరికి ఆర్థిక సహాయం అందించడానికి ముందుకు రావాలని కోరారు. సాయం అందించేవారు గూగుల్ పే నంబర్ 99590 59795 కు చేయాలని సిరి తండ్రి పోశం వేడుకుంటున్నారు.

## సామాజిక సేవ కార్యక్రమాల ఫలితమే గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీ



**జనగామ జిల్లా/ రఘునాథపల్లి /( అక్షరం న్యూస్ ) ఆగస్టు 16:** సియాసత్ న్యూస్ ఎడిటర్ ఆమిర్ అలీఖాన్‌కు ఎమ్మెల్సీ పదవి దక్కడంతో జనగామలో సంబరాలు జరుపుకున్నారు.నిరంతరం సామాజిక కార్యక్రమాల్లో పాల్గొనే ఆమిర్ అలీఖాన్‌కు ఎమ్మెల్సీ పదవి ఇవ్వడమంటే సేవానిరతికి గుర్తింపు ఇచ్చినట్లే నని పలువురు నాయకులు అభిప్రాయపడ్డారు. మైనార్టీ సమాజంలో ఉన్న లోటుపాట్లపై ఆయనకు లోతైన అవగాహన ఉందని పలువురు పేర్కొన్నారు.శుక్రవారం మధ్యాహ్నం నమాజు అనంతరం ఏక్‌మీనార్ మసీదుతో పాటు పట్టణంలో పలుచోట్ల సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా న్యాయవాది,టీపీసీసీ మైనార్టీ ఉపాధ్యక్షుడు జమాల్ షరీఫ్ మాట్లాడుతూ మైనార్టీలతో పాటు అట్టడుగు వర్గాల సమగ్ర అభివృద్ధి కోసం తపన పడే వ్యక్తికి ఇవ్వడం వల్ల సమాజానికి ప్రయోజనం కలుగుతుందని పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆమిర్ అలీఖాన్‌కు ఎమ్మెల్సీగా నియమించడం పట్ల ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో పాటు పార్టీ అదిష్టానానికి న్యాయవాది రఫీ మతీన్,అబ్దుల్లా,అఫ్జల్,ఖాలిద్ సయీద్,నాజిం అలీ,అబ్దుల్ మన్నాన్ రజీ,రహీం తదితరులు కృతజ్ఞతలు తెలిపారు